www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక

Published from : Hyderabad హైదరాబాద్ సంపుటి :10 సంచిక :168 శుక్రవారం 31 జనవరి 2025 పేజీలు :04 వేల : 2.00









## ప్రభు మందిర్ లో చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు



సదాశివపేట,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) :సదాశివపేట పట్టణంలో గల స్థానిక ప్రభు మందిరంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తరువాత ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారిని శాలువాతో సన్మానించారు.అనంతరం చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు కోడూరు రమేష్, గడిల సుధీర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, శాతాని శ్రీశైలం, విజయ్ కుమార్ యాదవ్, మనోహర్, పవన్, బాబి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి



సదాశివపేట,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : రోడ్డు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన సదాశివపేట పట్టణ పరిధిలోని పీఎస్ఎంఎల్ కాలనీ ఎదురుగా జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఈ సంఘటన పై పోలీసులు వివరాలు తెలిపిన ప్రకారం గురువారం మధ్యాహ్నం సంగారెడ్డి నుండి జహీరాబాద్ వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం, రోడ్డు దాటుతున్న మహిళను అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందిందని తెలిపారు. మృతురాలు ఎదురింటి బాలమ్మ ( 60) సంవత్సరాలుగా గుర్తించారు. మృతిరాలి కొడుకు వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మహేష్ గౌడ్ తెలిపారు.

## పోలీస్ సిబ్బంది కి ఉచిత వైద్య పరీక్షలు





జహీరాబాద్,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో పివిఆర్ గార్డెన్ లో హెల్త్ క్యాంపు నిర్వహించారు. గురువారం నాడు ఉదయం 8 గంటల నుండి ప్రారంభించారు.ఈ హెల్త్ క్యాంపు జహిరాబాద్ డివిజన్ పరిధిలో గల పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్య లో హాజరై పరీక్ష లు చేసుకున్నారు.అదేవిధంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు కూడా ఇట్టి హెల్త్ క్యాంపు లో పరీక్ష లు చేసుకున్నారు.ఈ హెల్త్ క్యాంపులో స్థానిక బాలాజీ మెడికవర్ అస్పత్రి జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, కార్డియాలజీ, స్పెషలిస్ట్ డాక్టర్లు జహీరాబాద్ డి ఎస్ పి రామ్మోహన్ రెడ్డి సిఐ లు శివ లింగం, హనుమంతు, వివిధ మండలలా ఎస్ ఐ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళర్పించిన ఎమ్మెల్యే



సదాశివపేట,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : సదాశివపేట పట్టణంలో గల గాంధీ చౌక్ వద్ద మహాత్మ గాంధీ విగ్రహానికి మాల వేసి నివాళర్పించారు. తదుపరి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం.. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం.. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాం అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తోంది. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించిఊరించి చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరుమనిపించింది. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ పి ఏ సి ఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, చీల మల్లన్న, పట్టణ పార్టీ కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కోడూరు రమేష్ సుధీర్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి ఎంపిటిసిలు సత్యనారాయణ భాస్కర్ సుధాకర్ మాధవరెడ్డి అహ్మద్ మాజీ కౌన్సిలర్లు సాతాన్ని శ్రీశైలం ఆకుల శివకుమార్ ఇంద్రమోహన్ గౌడ్ విద్యాసాగర్ రెడ్డి మోబిన్ షఫీ నసీర్ కోడూరు అంజన్న తాజా మాజీ సర్పంచ్లు మునిగే నవీన్ లక్ష్మారెడ్డి నరేష్ గౌడ్ హనుమంత్ రెడ్డి సలావుద్దీన్ దశరథ్ శేఖర్ సంగమేశ్వర్ %జూఖఎం% వైస్ చైర్మన్ పాండు నాయక్ నాయకులు కామిల్ విజయ్ కుమార్ విట్టల్ రెడ్డి అరీఫ్ కామిల్ సంగన్న శ్రీశైలం మాణిక్ రెడ్డి అక్షయ్ హరీష్ బసవరాజ్ నర్సింలు మనోహర్ తదితర మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# 420 హామీలిచ్చి మోసం చేసిన కాంగ్రెస్

**- ఎమ్మెల్యే మాణిక్ రావు ,**
**డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్**



జహీరాబాద్ ,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నేటితో 420 రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో...మహాత్మా గాంధీ వర్దంతి సందర్భంగా, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు పూర్తి చేయనందుకు నిరసనగా.. మున్సిపాలిటీ వద్ద గాంధీ విగ్రహానికు వినతిపత్రం సమర్పించిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,బీఆర్ఎస్ నాయకులు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ,చైర్మన్ లు మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో వైఫల్యం చెందినది, అట్టి పథకాలను అమలు చెసి ప్రజలకు ఇచ్చిన మాటకు ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, ఇప్పటి వరకు ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు దళారుల చేత్తుల్లో మోసపోతున్నారు. తిరిగి దళారులతో వ్యవస్థకి తెరాలేపిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఇచ్చినా హామీలన్నీ వెంటనే పూర్తి చేయాలనీ బి ఆర్ ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేయడం జరగుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్లు గుండప్ప ,రామకృష్ణ రెడ్డి,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,మాజి మున్సిపల్ చైర్మన్ లు అల్లాడి నర్సింలు, తంజీమ్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు,మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి ,పాక్స్ చైర్మన్ మచ్చేందర్ ,మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్,సీనియర్ నాయకులు నామ రవికిరణ్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజి కౌన్సిలర్ అబ్దుల్లా,పట్టణ నాయకులు ముర్తుజా,తులసి,చంద్రయ్య ,బరూర్ దత్తత్రి, జుబెర్,నర్సింహ రెడ్డి,అశోక్ రెడ్డి,అలి ,మొహమ్మద్ అలి, ఇబ్రహీం ,జాకీర్ ,వహీద్ ,వెంకట్ సాగర్ ,జాఫర్ ఫాహీమ్ జహీరాబాద్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హిరూ రాథోడ్ ,నాయకులు మోహన్ రెడ్డి,చిన్న రెడ్డి,విజయ్ రాథోడ్ ,చంద్రకాంత్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,అనిల్ ,దత్త రెడ్డి, పీజీ శంకర్ ,అభిషేక్ రెడ్డి,మోగుడంపల్లి ఈశ్వర్ రెడ్డి ,సీతా రామ రెడ్డి,మాజి ఆత్మ డైరెక్టర్ పర్శు రామ్,న్యాల్కల్ రాజేందర్ రెడ్డి,ప్రవీణ్ పాటిల్ ,రాజ్ కుమార్,నిరంజన్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,ఝరసంఘంలి ఏజాస్ బాబా , బస్వరాజ్, శశి,నాగన్న,కిషన్ ,రాజ్ కుమార్ ,కోహీర్ రవికిరణ్ ,రాజ్ శేకర్, బక్క రెడ్డి,కరణ్,వినోద్,రియాజ్,ముద్దస్సిర్,ఖల్లీల్ , మాజి సర్పంచ్ లు ,మాజి ఎంపీటీసీ లు ,గ్రామాల అధ్యక్షులు ,పట్టణ వార్డ్ అధ్యక్షులు, బి అర్ ఎస్ వి నాయకులు ,సోషల్ మీడియా అధ్యక్షులు ,బి.అర్.ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# భవనం కట్టిన అధికారుల పై చర్యలు తీసుకోకుండా అంగన్వాడికి టీచర్ పై చర్యలా...?

**- వెంకటాపూర్ అంగన్వాడి టీచర్ పై సస్పెన్షన్ ను వెంటనే ఎత్తి వేసి విధుల్లోకి తీసుకోవాలి**
**- సిఐటియు మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మానిక్**



నారాయణఖేడ్ ,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : మండలం వెంకటాపూర్ గ్రామంలో ఈనెల 24న అంగన్వాడి కేంద్రం భవనం పైకప్పు కూలిన ఘటనలో నాణ్యత పాటించకుండా బిల్డింగ్ నిర్మాణం చేపట్టిన అధికారులపై చర్యలు తీసుకోకుండా అంగన్వాడి టీచర్ అంబిక సిడిపిఒ లను సస్పెండ్ చేయడం దారుణమై సిఐటియు మాజీ జిల్లా అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు... గురువారం నారాయణఖేడ్ కు వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ కోసం 40 సంవత్సరాల కింద భవనం నిర్మించారు. 15 సంవత్సరాల కిందట భవనం శిథిలవస్తులో ఉన్నదని నూతన భవనం నిర్మించుకొని ప్రైమరీ పాఠశాల నడుస్తున్నది. శిధిలావస్థలో ఉన్న భవనాన్ని అంగన్వాడి కేంద్రం కు ఇవ్వడం లో తప్పు ఎవరిది అని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం లక్షా యాభై వేల రూపాయలతో భవనాన్ని రిపేర్ చేయించారు. రిపేర్ చేయించిన భవన పైకప్పు ఉడిపోయి పిల్లలకు అంగన్వాడి టీచర్ కు తీవ్ర గాయాలయ్యాయి అని అన్నారు.. ఈ ఘటనపై ఉన్నత అధికారులతో విచారణ జరిపి నాణ్యత పాటించకుండా భవనం నిర్మించిన అధికారల పై చర్యలు తీసుకోవాలని, అంగన్వాడీ టీచర్ అంబిక సిడిపిఓ లోనై ఉన్న సస్పెన్షన్ వెంటనే ఎత్తి వేసి విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలలో అంగన్వాడి కేంద్రాల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. దీంతో టీచర్లు పిల్లలు తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు అంగన్వాడి కేంద్రాలకు నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎన్ రమేష్ నాయకులు సతీష్ మైపాల్ ప్రవీణ్ అరుణ్ కాన్సిరాం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత పట్టణంగా మార్చడమే లక్ష్యం

- శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్




నారాయణఖేడ్,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ప్లాస్టిక్ రహితంగా పట్టణంగా మార్చడమే లక్ష్యమని శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం పట్టణంలోని వివిధ దుకాణాలు తనిఖీ చేస్తూ 50 కిలోల ప్లాస్టిక్ ను పట్టుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలో వివిధ దుకాణాలలో తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. దుకాణ యజమానులకు, వ్యాపారులు ప్లాస్టిక్ ని వాడకుండా నియంత్రించాలని కోరారు. ప్రజలకు ఏదో అలవాటు చేస్తే వాళ్ళు అదేవిధంగా కొనసాగుతారని తెలిపారు, ఇకనుండి ప్లాస్టిక్ వాడితే ప్రభుత్వ పరంగా చర్యలు తప్పవని తెలిపారు. ప్రజలకు ప్లాస్టిక్ వాడకుండా ఉత్తేజపరచాలని కోరారు, ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకుండా పట్టణాన్ని స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్క పట్టణ వాసులు సహకరించాలని కోరారు.

## ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..







నాగలి గిద్ద,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : ప్రతి అక్షరం.. ప్రజల పక్షంగా పెన్ గన్ పత్రిక ఉంటుందని నాగలి గిద్ద ఎంపిడిఓ కులకర్ణి మహేశ్వరరావు, ఎస్ ఐ సాయిలు అన్నారు. గురువారం వారు పెన్ గన్ నూతన క్యాలెండర్ వారి కార్యాలయాలలో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ పెన్ గన్ పత్రిక ఉంటుందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తుందని పెన్ గన్ , ప్రజల పక్షమని అన్నారు.. ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ అధికారి మురళి,ప్రభంజనం పత్రిక రిపోర్టర్ గౌతమ్ సిద్దు,పెన్ గన్ రిపోర్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.




# డిపో మేనేజర్ సిబ్బందితో గేట్ మీటింగ్ లో ఖేఢ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి




నారాయణఖేడ్,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవం భాగంగా మంగళవారం డిపో మేనేజర్ మల్లేషయ్య ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఖేఢ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి,సిఐ శ్రీనివాస్ రెడ్డి,ఖేఢ్ ఎస్ఐ శ్రీశైలం పాల్గొన్నారు.అనంతరం ఖేఢ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...సిబ్బంది సమయపాలన పాటించాలని అదేవిధంగా ఆర్టీసీ డైరెక్టర్ పోన్ మాట్లాడుతూ డైవింగ్ చేయవద్దని అదేవిధంగా ప్రతి ఒక్కరు ట్రాపిక్ నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచించారు.ప్యాసింజర్లకు క్షేమంగా స్టాప్ ల వద్ద చేర్చడంలో నిర్లక్ష్యం చేయొద్దన్నారు. 20మంది సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ మల్లేషయ్య తెలిపారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా బస్సులో నడపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 3నెలలుగా రాని ఉపాధి హామీ సిబ్బంది వేతనాలు



రాయికోడ్,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఈజీఎస్ సిబ్బంది గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించక పోవడంతో గురువారం నాడు స్థానిక కార్యాలయంలో ఎంపిడిఓ మాసూద్ షరీఫ్ కు వినతి పత్రాన్ని అందించారు.వారికి మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో పిల్లల స్కూల్ ఫీజులు,ఈఎంఐలు,ఇంటి అద్దెలు,నిత్యావసర వస్తువులు ఇతరములు కట్టలేక ఇబ్బందులు పడుచున్నారు.రాత్రింభవళ్లు నిద్రలు మాని గత 20రోజుల నుండి ఇచ్చిన టార్గెట్ ను కూడా పూర్తి చేశారు.సెలవు దినాలలో కూడా వారు ఇచ్చిన పనిని పూర్తి చేశారు.ఐనప్పటికి ఇప్పటివరకు వేతనాలు విడుదల కాలేవు గత సంవత్సరం ముఖ్యమంత్రి గారు వీరికి మినిమం పే స్కేల్ అమలు చేస్తామని చెప్పారు కానీ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు.పే స్కేల్ అమలు చేయకపోగా నవంబర్ నుండి 3నెలల వేతనాలను కూడా విడుదల చేయలేదు,తక్షణమే వారికి రావలిసిన పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని లేని పక్షంలో విధిలేని పరిస్థితిలో సమ్మెకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసి విష్ణు వర్ధన్, టెక్నీకల్ అసిస్టెంట్స్ రమేష్, తుక్కప్ప, వరప్రసాద్, మురళి, పవన్ మరియు కంప్యూటర్ ఆపరేటర్స్ శ్రీనివాస్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ సాధన కొరకు జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నా




చేర్యాల,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : సిద్ధిపేట జిల్లా చేర్యాలలో గురువారం రెవెన్యూ డివిజన్ సాధన కొరకు అఖిలపక్షం పార్టీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా గాంధీ సెంటర్ నుంచి అంబేద్కర్ కూడలి వరకు ఏర్పాటు చేసిన ర్యాలీలో ఎమ్మెల్యే పల్లా పాల్గొన్నారు.ఈ సమావేశంలో కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు ప్రసంగించారు.ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...జేఏసీ ఆధ్వర్యంలో శాంతియుతంగా ఈ ప్రాంత సమస్యపై ఏర్పాటు చేసుకున్న సభకు పర్మిషన్ ఇవ్వడానికి వెనక్కి పోతున్నారన్నారు.ఈ గడ్డ స్ఫూర్తితో చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధిస్తామని అన్నారు.అలాగే నేను ఏది అయితే మాట ఇచ్చానో,నాకు మొట్ట మెదటి అసెంబ్లీలో అవకాశం వస్తే మొదటి కోరిక చేర్యాల ప్రాంతం రెవెన్యూ డివిజన్ కావాలని కోరాననీ తెలిపారు.డివిజన్ సాధన కోసం నికరంగా మీ అందరితో కలిసి కానీ,అసెంబ్లీలో కానీ ఖచ్చితంగా రెవెన్యూ డివిజన్ సాధించే వరకు పోరాటం చేస్తానని అన్నారు.ఇక్కడ ఉన్న పోరాట యోధులు,కమ్యూనిస్టుల స్ఫూర్తితో ఈ ప్రాంతంలో పుట్టిన బిడ్డగా ఖచ్చితంగా చేర్యాల డివిజన్ సాధనకై ముందు ఉంటానన్నారు.ప్రజలు ఏది కోరితే ఆ కోరిక కోసం వారు ముందుండి నిలబడతాం,ప్రజల పక్షాన పోరాటం చేస్తాం,ప్రజలకోసం పని చేస్తాం అని మాట్లాడారు.ఈ కార్యక్రమానికి టీచర్స్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ...అన్ని విధాల అర్హతలు ఉండే అవకాశాలు ఉండి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు అన్ని వసతులున్న చేర్యాలను డివిజన్ గా వెంటనే ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే కడవేరుగు గ్రామానికి చెందిన ఆరుట్ల లింగం చేర్యాల రెవిన్యూ డివిజన్ కోసం ప్రజలతో పనిచేస్తు పాటుపడుతున్నాడు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు,పలువురు పార్టీ నాయకులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# బహిరంగ వేలం

**సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం బడంపేట్ లో గల శ్రీ రాచణ్ణ స్వామి దేవస్థానానికి చెందిన పూజ సామాగ్రి జనరల్ సామాగ్రి, కొబ్బరికాయల దుకాణము, వ్యవసాయ భూమి సర్వేనెం. 53 (10:36 గుంటలకు), టెంట్ హౌజ్ (వంట పాత్రలు) లకు మూడు సంవత్సరాల అద్దెకు గాను తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో తేది:10-02-2025న మధ్యాహ్నం 12:30 ని.లకు బహిరంగ వేలము వేయడం జరుగుతుందని దేవాలయ కార్యనిర్వహణాధికారి వి. శివరుద్రప్ప ఒక ప్రకటన విడుదల చేశారు. వేలము పాటలో పాల్గొనువారు ధరావత్తు డిపాజిట్ కార్య నిర్వహణాధికారి, శ్రీ రాచణ్ణ స్వామి దేవస్థానము పేరిట డి.డి. గాని / నగదు గాని చెల్లించి వేలములో పాల్గొనగలరని వారు ప్రకటనలో పేర్కొన్నారు.**

# అంగన్వాడి టీచర్ ను విధుల్లోకి తీసుకోవాలి



నారాయణఖేడ్,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : నారాయణఖేడ్ మండల్ వెంకటాపూర్ అంగన్వాడి టీచర్ ను విధుల్లోకి తీసుకోవాలి అని ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిరంజీవి అన్నారు. అంగన్వాడి యూనియన్ నాయకురాలు వీణ కుమారి మంగళ నవనీత సుశీల బాలమణి అంజమ్మ శశికళ సునీత భాగ్య ప్రమీలలతో కలిసి అయన మాట్లాడుతూ అంగన్వాడి భవనం పైకప్పు కూలడంతో అంగన్వాడి టీచర్ ని సస్పెండ్ చేయడం సరికాదన్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఇంచార్జ్ సిడిపిఓ సుజాతను మరియు అంగన్వాడీ టీచర్ అంబికను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు అంగన్వాడి టీచర్లు డిమాండ్ చేశారు.

# ఓ మహాత్మా ఈ అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించు



రాయికోడ్,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జాతి పిత మహాత్మ గాంధీ ఫోటో పెట్టి అయన వర్ధంతి సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనను నిరసిస్తూ, వినతి పత్రాన్ని అందించారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించు, ఈ చేతకాని, దద్దమ్మ, ప్రభుత్వానికి దారి చూపించి, మంచి బుద్దిని ప్రసాదించుమని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చేవెళ్ల విట్టల్, బ్యాక్ చైర్మన్ వరుణ్, వరం వైస్ చైర్మన్ తుకారాం, యువత అధ్యక్షులు అంజి ముదిరాజ్, రాయికోడ్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్, సాంసన్ రమేష్, అసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్ధిక సాయం చేసిన స్నేహితులు



ఝరాసంగం,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం చిలకెపల్లి గ్రామనికి చెందిన నగేష్ అనారోగ్యంతో చనిపోవడంతో వారి చిన్న నాటి స్నేహితులు, 2007-08 లో పదవ తరగతి కలిసి చదివిన స్నేహితులు నాగేష్ కుటుంబానికి 15500 రూపాయల ఆర్థిక సహాయం చేసారు. స్నేహితుని సంతోషాలే కాదు కష్టాలను కూడా మేము పంచుకుంటాం అని ఈ స్నేహితులు ముందుకు వచ్చారు. వారి పిల్లల పై చదువులకు మేము ఎల్లవేళలా తోడుంటామని ఆ కుటుంబానికి భరోసానిచ్చారు.

# నారాయణ పాఠశాల లో జోనల్ స్థాయిలో అబాకస్ కార్యక్రమం



హైదరాబాద్,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : హైదరాబాద్ మహా నగరం జూబ్లీహిల్స్ లోని నారాయణ సూపర్ (సి. ఓ ) పాఠశాల లో గురువారం జోనల్ లెవెల్ అబాకస్ కార్యక్రమం జరిగింది. ఎస్ఆర్ నగర్ జోన్ లోని నారాయణ పాఠశాల నుండి తుది స్థానం ఎంపికైన విద్యార్థులు పాల్గొన్నారు. నారాయణ విద్యా సంస్థలు ప్రత్యేకంగా విద్యార్థుల కొరకు అబాకస్ కార్యక్రమం నిర్వహిస్తున్నా విషయం తెలిసిందే దీని ద్వారా విద్యార్థులు సులువుగా గణితం లోని సమస్యలు పరిష్కరించుటకు, విద్యార్థుల్లో జ్ఞాపక శక్తి ని పెంచుతుంది. అబాకస్ విద్యార్థుల్లో విశ్లేషణత్మక ఆలోచనలను అభివృద్ధి చేస్తుంది. విద్యార్థులో సృజనాత్మకత నైపుణ్యమును పెంచుతుంది.సంక్లిష్ట సమస్యలను కూడా సులభ తరం చేస్తుందని నిర్వాహకులు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎస్ఎన్ జోన్ ఏజిమ్ శ్రీనివాస్ రెడ్డి హాజరై,మాట్లాడుతూ నారాయణ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు నిరంతరం నూతన, విద్యా విధానాలను, అదునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విద్యా ప్రమాణలను అందించేందుకు ఎల్లపుడు ముందు ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ నగర్ జోన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ అండ్ డి పెద్దలు, ఈ ఛాంప్స్ పెద్దలు, శర్వాణి , జోనల్ కోఆర్డినేటర్ శ్రీమతి ఫర్జనా, నారాయణ పాఠశాలల ఉప ఉపాధ్యాయులు,అబాకస్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రిప్ లక్ష్యాన్ని తొందరలోనే పూర్తి చేస్తాం

**- జిల్లా హార్టికల్చర్, సెరికల్చర్ అధికారి సోమేశ్వర్ రావు**



జహీరాబాద్,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : జిల్లాకు మంజూరైన డ్రిప్ లక్ష్యాన్ని తొందరలోనే పూర్తి చేస్తామని జిల్లా హార్టికల్చర్, సేరికల్చర్ అధికారి సోమేశ్వర్ రావు పేర్కొన్నారు. జహీరాబాద్ మండలం రంజోల్ గ్రామంలోని రైతులకు మంజూరైన డ్రిప్ పరికరాలు, డ్రిప్ పైప్ లను, బిగించుకున్న విషయమై పరిశీలించేందుకు అయన క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. అయన వెంట జహీరాబాద్ హార్టికల్చర్ అధికారి పండరి, వివిధ డ్రిప్ ఇరిగేషన్ సంస్థ ల సిబ్బంది విజయ్, మాణయ్య, సతీష్, మోహన్ ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా హార్టికల్చర్ అధికారి సోమేశ్వర్ రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 2,400 హెక్టార్ల విస్తీర్ణం లో డ్రిప్ మంజూరాయిందని, ఇప్పటి వరకు 1300 హెక్టార్ల మేర డ్రిప్ సిస్టం ను రైతులు బిగించుకున్నారని, మరో 1100హెక్టార్లలో 750 హెక్టార్ల మేర డ్రిప్ ప్రగతి లో ఉందని తెలిపారు. తమ శాఖ మంజూరు చేసిన డ్రిప్ సిస్టం ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, చెరుకు అల్లం తో పాటు ఆయిల్ పామ్ పండించే రైతులకు సైతం డ్రిప్ ను మంజూరు చేశామని, ఇవి బిగించుకున్నవారి పొలాలను పరిశీలించేందుకు క్షేత్ర స్థాయి లో పర్యటిస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న డ్రిప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జాతిపిత మహాత్మ గాంధీ కి నివాళులు అర్పించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

జహీరాబాద్,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : సత్యం అహింసలను మార్గాలుగా ఎంచుకొని మన దేశానికి స్వాతంత్రం సాధించిన వీరుడు.. సహాయ నిరాకరణ, సత్యాగ్రహం ద్వారా భరతమాత దాస్య సుంకలాలను తెంచిన మహనీయుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 76వ వర్ధంతి పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పురపాలక సంఘం కార్యాలయంలోని విగ్రహానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది..ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వెజిటకం రాజగోపాల్ , ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్, ఉపాధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్ , కర్నెకోటి బాలచందర్, సహాయ కార్యదర్శులు గంటాజి రాజగోపాల్, తులసీదాస్ గుప్తా, కార్యవర్గ సభ్యులు, యువజన సంఘం అధ్యక్షులు యెల్గోయి శ్రీకాంత్, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ను కలవడానికి అభిమానులు పాదయాత్ర



వర్గల్,జనవరి 31 ( పెన్ గన్ న్యూస్ ) : సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండ లంలోని మేదపల్లికి చెందిన మాజీ సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది యువకులు కేసీఆర్ ను కలి సేందుకు పాదయాత్రగా బయలుదేరారు. గురువారం వర్గల్ మండలం లోని విద్య సరస్వతి దేవస్థానం లో ప్రతేక పూజకార్యక్రమం చేసి ,అమ్మ వారి ఆలయాన్ని దర్శించుకొని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలని రానున్న రోజుల్లో మళ్ళీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని పూజలు చేశారు..కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెంద్రయ్య.బస్వరాజ్ పటేల్ , ప్రశాంత్, మారుతి, చంద్రయ్య, గొల్ల నర్సిములు సతీశ్, పాండు, విజయ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

Printed,Published and owned by Thallamalla Yadagiri,Printed at Jyothi Printers,Flat No.5-8-339,Shams nagar,B.T.S Dist - Nalgonda,Pin-508001,
Telangana, Phone No: 9441284927,9701678784 Mail id : pengannews@gmail.com,RNI Regn No TELTEL /2015/61272